జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం | 21 | ఏప్రిల్ | 2026 ◆ పేజీలు : 8

# ఎస్ఐఆర్ మ్యాపింగ్‌ను వేగవంతం చేయాలి

- ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 20,(ప్రజాజ్యోతి)** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం కింద చేపడుతున్న మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం హైదరాబాదు నుండి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొన్ని రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ మ్యాపింగ్ 95 శాతానికి పైగా పూర్తయిందని, తెలంగాణలో కూడా

మిగతా 2 లో...



7 లో..

# కూడు పెట్టని... కులవృత్తి

- వేసవిలో ప్రతి ఇంట్లో చల్లని కుండ
- టీ స్టాల్లో కుండ చాయ్ స్పెషల్
- పురాతన వస్తువుల వైపు మొగ్గు
- సీజన్ వచ్చినప్పుడే అమ్మకాలు
- ఆశించిన మేర ఆదాయం లేక అవస్థలు

ఆధునిక యుగంలో మట్టి పాత్రల వాడకం తగ్గిందనే చెప్పొచ్చు. దింతో కుల వృత్తులను నమ్ముకొని జీవనం సాగిస్తున్న వారికి ఆకలి కేకలు తప్పడం లేదు.. ప్రస్తుతం ఏ ఇంట చూసినా ఫ్రిజ్ లు, లోహపు పాత్రలే దర్శనమిస్తున్నాయి. ప్రస్తుతం ఎండలు మండుతుండడంతో చల్లని కుండ నీళ్లను తాగేందుకు జనాలు ఇష్టపడుతుంటారు. టీ స్టాల్ లో కూడా కుండ చాయ్ స్పెషల్ కాగా... పెరుగు షాపుల్లో కుండ పెరుగుకు భలే గిరాకీ ఉంటుంది. మోడ్రన్ యుగంలో కుండల వాడకం పెరిగినప్పటికి ఆశించిన స్థాయిలో ఆదాయం రావడం లేదని కుమ్మరులు అంటున్నారు.

● ఇల్లందు, ప్రజాజ్యోతి

# మొక్కజొన్న రైతులకు భరోసా... కొనుగోలు కేంద్రాల ప్రారంభం



- దళారులను నమ్మవద్దని రైతులకు సూచన
- కొనుగోలు కేంద్రాలతో రైతులకు పెరిగిన ఆశలు
- నాణ్యతా ప్రమాణాలతో మద్దతు ధర పొందాలి
- అన్నదాత సంక్షేమానికి కట్టుబడి ఉంటాం
- కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత అవసరం
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- పాల్వంచ మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**పాల్వంచ, ఏప్రిల్ 20, ప్రజాజ్యోతి:** మొక్కజొన్న రైతులకు మద్దతు ధర కల్పించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. సోమవారం పాల్వంచ మండలం ఉల్వనూరు పంచాయతీ కొత్తూరు గ్రామంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్, కొత్తగూడెం, పాల్వంచ మండలాల్లో మొక్కజొన్న సాగు చేసిన రైతులకు

మిగతా 2 లో...

# జ్యోతిబాపూలే, ఏకలవ్య హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

- పాఠశాలలో పారిశుద్ధ్యం, నాణ్యమైన భోజనంపై ప్రత్యేక దృష్టి – జిల్లా కలెక్టర్ అంకిత్



2 లో...

# ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

- అంగన్‌వాడీలకు మొబైల్స్ పంపిణీ..
- 25 ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం!



**దమ్మపేట, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి ):** దమ్మపేట మండల కేంద్రంలో సోమవారం నాడు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ రెండు ప్రధాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని 134 మంది అంగన్‌వాడీ టీచర్లకు ప్రభుత్వం తరఫున ఉచిత మొబైల్ ఫోన్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళా శిశు సంక్షేమంలో అంగన్‌వాడీల పాత్ర కీలకమని, వారికి సాంకేతిక సదుపాయాలు కల్పించడం ద్వారా డిజిటల్ సేవలు లబ్ధిదారులకు మరింత వేగంగా అందుతాయని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతతో అంగన్‌వాడీ వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు.

**సొంత ఇంటి కల సాకారం:** అనంతరం దమ్మపేట గ్రామపంచాయతీ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా మంజూరై, నిర్మాణం పూర్తి చేసుకున్న 25 ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. లబ్ధిదారులతో కలిసి సామూహిక గృహప్రవేశాలు నిర్వహించిన ఆయన, పేద మధ్యతరగతి ప్రజల సొంత ఇంటి కల నెరవేర్చడమే ఇందిరమ్మ రాజ్య లక్ష్యమని స్పష్టం చేశారు. ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం తూచా తప్పకుండా అమలు చేస్తోందని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో

మిగతా 2 లో...

## ఎస్ఐఆర్ మ్యాపింగ్‌ను వేగవంతం చేయాలి



(మొదటి పేజీ తరువాయి... )

అదే స్థాయిలో పురోగతి సాధించేందుకు సమన్వయంతో కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈఆర్‌ఓలు, ఏఈఆర్వోలు తమ పరిధిలోని బూత్ లెవెల్ అధికారులు (బిఎల్‌ఓలు), సూపర్వైజర్లకు స్పష్టమైన దిశానిర్దేశం అందిస్తూ క్షేత్రస్థాయిలో పనులను క్రమబద్ధంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. బూత్ స్థాయిలో రాజకీయ పార్టీల ఏజెంట్ల నియామకంపై ఇప్పటికే ఆయా పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించినందున, వారి సహకారాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమ పరిధిలోని బిఎల్‌ఓలతో సమన్వయం పెంచుకుని మ్యాపింగ్ ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించేందుకు ముందుకు రావడం ద్వారా మిగిలిన ప్రాంతాల్లో పనులను వేగంగా పూర్తి చేయవచ్చని తెలిపారు. ఈ ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌ను ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఇతర జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలో ముఖ్యంగా కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని పాల్వంచ, కొత్తగూడెం పట్టణాల్లో మ్యాపింగ్ పనులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. బిఎల్‌ఓలు, సూపర్వైజర్ల సమన్వయంతో మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, వారం రోజుల్లో గణనీయమైన పురోగతి సాధించేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ప్రతిరోజూ పురోగతిని సమీక్షిస్తూ అవసరమైన మార్గదర్శకాలు అందజేస్తామని తెలిపారు . ఈ సమావేశంలో కొత్తగూడెం ఆర్డీఓ మధు, ఎన్నికల సూపరిండెంట్ రంగ ప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతులకు భరోసా...
## కొనుగోలు కేంద్రాల ప్రారంభం



(మొదటి పేజీ తరువాయి... )

ఈ కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని తన విజ్ఞప్తికి రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ సానుకూలంగా స్పందించి కేంద్రాలను మంజూరు చేసిందని తెలిపారు. రైతులు దళారులకు పంట అమ్మి నష్టపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగాలని, తూకం మరియు చెల్లింపుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. నియోజకవర్గ రైతాంగ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దారా ప్రసాద్, ఎంపిడిఓ, ఏపీఓ శంకర్ నారాయణ, సొసైటీ కార్యదర్శి శ్రీనివాసరావు, రూరల్ ఎస్సై సురేష్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, మాజీ జడ్పీటీసీ బరపటి వాసు, సర్పంచులు వాసం రుద్ర, కుర్సం రాములు, బాబురావు, కార్పొరేటర్లు గుర్రం వెంకటేశ్వర్లు తదితరులు, నాయకులు , రైతులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

(మొదటి పేజీ తరువాయి... )

దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వాసం రాణి శ్రీనివాస్, సర్పంచ్ పగడాల రమాదేవి, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, హౌసింగ్ పరిశీలకులు జి. రాము, ఐసీడీఎస్–హౌసింగ్ అధికారులు, ఉపసర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు కక్కిరాల రమేష్, రావు గంగాధర్ రావు, చిన్నశెట్టి చిట్టిబాబు, చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు,పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: మద్దతు ధరతో పాటు బోనస్ – ఎమ్మెల్యే జారె ఆదినారాయణ





**ములకలపల్లి, ఏప్రిల్ 20 ప్రజాజ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పలు కీలక కార్యక్రమాలను కొనసాగిస్తోందని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రెండో విడత రైతు భరోసా నిధులను విడుదల చేసిన కార్యక్రమాన్ని పూసుగూడెం రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేశారు. .ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హాజరయ్యారు. అనంతరం ములకలపల్లి మండలంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూసుగూడెం, సీతాయిగూడెం ధాన్యం కొనుగోలు



కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించడమే కాకుండా, సన్నరకం వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. రైతులు ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధరను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పూసుగూడెం సర్పంచ్ భూక్యా ధర్మ, సీతారాంపురం సర్పంచ్ కుంజా రవి, గుట్టగూడెం సర్పంచ్ ఊకె చిన్న రాములు, మూకమామిడి ఆదిలక్ష్మి , సీతాయి గూడెం సర్పంచ్ కారం చంద్రకళ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జర్పుల తులసిరామ్, తహసీల్దార్ సుజాత, ఏడీఏ రవి కుమార్, ఏవో అరుణ్ బాబు,ఏపీఎం రాంకుమార్, ఎఇఓ లు రజనీకాంత్, రాహుల్ గాంధీ, మండల సమాఖ్య అధ్యక్షులు ఎస్ సుజాత, సీసీలు ఉపేందర్, వెంకటేశ్వర్లు, చెన్నమ్మ, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే, ఏకలవ్య హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

- **పాఠశాలలో పారిశుద్ధ్యం, నాణ్యమైన భోజనంపై ప్రత్యేక దృష్టి – జిల్లా కలెక్టర్ అంకిత్**





**టేకులపల్లి,ఏప్రిల్ 20, ప్రజా జ్యోతి :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల సందర్భంగా మొదటి రోజు జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం టేకులపల్లి మండలంలోని మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను సందర్శించి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం విధానాన్ని కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. వంటగది. పరిస్థితులు, వంట తయారీ ప్రక్రియను తనిఖీ చేసి, విద్యార్థులకు అందించే భోజనం శుభ్రంగా, రుచికరంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి కలెక్టర్ ఆదేశించారు.వంటకు ఉపయోగించే సరుకుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించి,ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని అయన సూచించారు.పాఠశాల పరిసరాలలో పారిశుద్ధ్యం పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్ ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటిస్తూ విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని అన్నారు .ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న ఆర్వో ప్లాంట్‌ను పరిశీలించిన కలెక్టర్,అది ఎప్పుడు ఏర్పాటు చేశారో, గత రెండు సంవత్సరాలుగా ఎందుకు వినియోగంలో లేదో సంబంధిత అధికారులను ప్రశ్నించారు.దీనికి అధికారులు పాఠశాలలో త్రీఫేస్ విద్యుత్ సరఫరా సమస్య ఉండటంతో ప్లాంట్‌ను ఉపయోగించలేక పోతున్నామని వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్, తక్షణమే త్రీఫేస్ కరెంట్ సమస్యను పరిష్కరించి ఆర్వో ప్లాంట్‌ను వినియోగంలోకి తీసు కురావాలని ఆదేశించారు. అనంతరం టేకులపల్లి మండలం నంద్యా తండాలోని ఏకలవ్య పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ వారికి అందుతున్న సదుపాయాలు, మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని మరుగుదొడ్లను పరిశీలించి రోజువారీ శుభ్రత నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరి రక్షణకు పరిశుభ్రమైన వాతావరణం అత్యంత అవసరమని,పాఠశాలలో పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగుపరచాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.క్రమం తప్పకుండా శుభ్రత పనులు నిర్వహించాలని ఆదేశించా రు.అనంతరం డైనింగ్ హాల్‌ను పరిశీలించిన కలెక్టర్, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారో లేదా అని విచారణ చేశారు.నిర్దేశిత మెనూను ఖచ్చితంగా అమలు చేయాలని ఆయన సూచించారు.విద్యార్థులకు వండుతున్న ఆహార పదార్థాలను పరిశీలించి,నాణ్యత ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు.స్టోర్ రూమ్‌లో ఉంచిన కూరగాయలను పరిశీలించిన కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ,తాజా కూరగాయలను మాత్రమే వినియోగించాలని ఆదేశించారు. కూర గాయలను నేలపై ఉంచడంపై వార్డెన్‌ను ప్రశ్నించి, వెంటనే ర్యాక్‌లు ఏర్పాటు చేసి శుభ్రంగా నిల్వ చేయాలని సూచించారు. విద్యార్థుల కు ఎల్లప్పుడూ నాణ్యమైన,పరిశుభ్ర మైన ఆహారం అందించడంతో పాటు పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.అలాగే అధికారులు, ఉపాధ్యా యులు సమన్వయంతో పనిచేసి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమం మండల ప్రత్యేక అధికారి శ్రీరామ్, తాసిల్దార్ వీరభద్రం,ఎంపీ ఓ గణేష్‌గాంధీ, ఏవో అన్నపూర్ణ, ప్రిన్సిపల్ రవీంద్ర,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక సమానత్వానికి బసవేశ్వరుడి బోధనలు మార్గదర్శకం

**● జిల్లా కలెక్టర్ అంకిత్**



**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 20, (ప్రజా జ్యోతి)**
శ్రీ బసవేశ్వరుడు జయంతి వేడుకలను స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలోని ఐ డి ఓ సి సమావేశ మందిరంలో సోమవారం ఘనంగా నిర్వహించారు,జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు, కలెక్టర్ మాట్లాడుతూ, బసవేశ్వరుడు జీవితం భావితరాలకు ఆదర్శప్రాయమని అన్నారు . సమాజంలో వర్ణ వివక్ష నిర్మూలనకు, దళిత, బహుజన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి విశిష్టమని తెలిపారు. సమానత్వం, న్యాయం, శ్రమకు గౌరవం వంటి విలువలను బసవేశ్వరులు బోధించినట్లు వివరించారు, బసవేశ్వరుడు చిన్న వయస్సులోనే శైవ సాంప్రదాయాలపై అవగాహన సాధించి కర్మకాండాలపై అనుమానాలు వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఉపనయనం చేయాలన్న తల్లిదండ్రుల నిర్ణయాన్ని వ్యతిరేకించి కూడల సంగమానికి చేరి సంగమేశ్వరుని భక్తితో ఆరాధించినట్లు పేర్కొన్నారు. ఆయన స్థాపించిన "అనుభవ మండపం" అన్ని వర్గాల ప్రజలు తమ సమస్యలను వ్యక్తపరచుకునే వేదికగా నిలిచిందన్నారు.మనుషులందరూ ఒక్కటే", "దేహమే దేవాలయం", "స్త్రీ–పురుష భేదం లేదు", "శ్రమకు మించిన సౌందర్యం లేదు" అనే బసవేశ్వరుల సందేశాలు నేటి సమాజానికి మార్గదర్శకమని తెలిపారు. యువత ఈ విలువలను ఆచరణలో పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, ఎ.డి. మైన్స్ జి. దినేష్, ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి. ఉపేందర్, యువజన శాఖ పరందామ రెడ్డి, గుమలాపురం సత్యనారాయణ, ముదురుకోళ్ళ కిషోర్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో సెంట్రల్ రికార్డ్ రూమ్ ప్రారంభం

**● జిల్లా కలెక్టర్ అంకిత్**



**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 20 ,(ప్రజా జ్యోతి)**జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'సెంట్రల్ రికార్డ్ రూమ్'ను జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్యాలయానికి చెందిన పాత రికార్డులను ఒకే చోట భద్రపరచడం, రికార్డుల ప్రక్షాళన చేయడం, అదేవిధంగా డిజిటలైజేషన్ ద్వారా రికార్డులను సులభంగా గుర్తించి వినియోగించుకునేలా ఆధునిక సదుపాయాలను ఈ కేంద్రంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు, ఈ సెంట్రల్ రికార్డ్ రూమ్ ఏర్పాటు యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రభుత్వ కార్యాలయాల్లో రికార్డుల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేయడం, అవసరమైన పత్రాలను వేగంగా అందుబాటులోకి తేవడం, పాత రికార్డుల భద్రతను నిర్ధారించడం , డిజిటల్ విధానాల ద్వారా పారదర్శకతను పెంపొందించడం అని కలెక్టర్ తెలిపారు.రికార్డుల డిజిటలైజేషన్ వల్ల సమయం, శ్రమ ఆదా కావడంతో పాటు, భవిష్యత్‌లో ఈ– సెంట్రల్ రికార్డు రూమ్ విధానాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ఇది దోహదపడుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన,కలెక్టరేట్ ఏవో అనంత రామకృష్ణ, కలెక్టరేట్ సూపర్డెంట్లు , ఎలక్షన్ సూపర్డెంట్ రంగ ప్రసాద్ సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ప్రజా వినతులకు ప్రాధాన్యం

**● తక్షణ పరిష్కారానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశాలు**





**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 20 ,(ప్రజా జ్యోతి)** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలోని ఐడిఓసి సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ అంకిత్ కు వినతి పత్రం ద్వారా విన్నవించారు, ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరించిన కలెక్టర్ వాటిని పరిశీలించిన అనంతరం సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు,
**ప్రజావాణిలో వచ్చిన కొన్ని దరఖాస్తులు...**భద్రాచలంలో నివాసముంటున్న జనగాం సుజల అనే ఒంటరి మహిళ తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని, కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని, తనకు వృద్ధ తల్లిదండ్రులు ఉన్నారని, తెలంగాణ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షలో తన కుమారుడు ప్రవీణ్ ప్రణీత్ భూషణ్ అర్హత సాధించలేదని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యల కారణంగా ఇద్దరు పిల్లలను చదివించే పరిస్థితి లేదని తెలుపుతూ,తన కుమారుడికి జిల్లాలోని ఏదైనా గురుకుల పాఠశాలలో ప్రవేశం కల్పించాలని కోరారు. ఈ దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల కోసం ట్రైబల్ వెల్ఫేర్ ఆర్‌సీఓకు పంపించారు.చర్ల మండలం లింగాపురం గ్రామానికి చెందిన కొంగూరి పల్లవి తాను ఇంటర్మీడియట్ వరకు చదివి, ఎంపిహెచ్‌డబ్ల్యూ పూర్తి చేసి, ఏఎన్ఎం అప్రెంటిస్ కూడా పూర్తిచేశానని తెలిపారు . తనకు ఏదైనా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాంట్రాక్ట్ లేదా అవుట్సోర్సింగ్ విధానంలో ఏఎన్ఎం ఉద్యోగం కల్పించాలని కోరుతూ చేసిన దరఖాస్తును కలెక్టర్ పరిశీలించి, తగు చర్యల కోసం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి ఎండార్స్ చేశారుచర్ల మండలం ఆర్. కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలో నివాసముంటున్న కొమరం భద్రయ్య (తండ్రి: వీరస్వామి) తమకు ఆర్ఓఎఫ్ఆర్ హక్కు పత్రంతో 4.14 ఎకరాల భూమి ఉన్నదని తెలిపారు. అయితే హక్కు పత్రంలో తన ఫోటో స్థానంలో వేరే వ్యక్తి ఫోటో నమోదైందని, సమస్యను పరిష్కరించి సరిచేయాలని కోరారు. ఈ దరఖాస్తును కలెక్టర్ పరిశీలించి, తగు చర్యల కోసం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారికి అండ్ ఆఫ్ చేశారు.పాల్వంచకు చెందిన మంగళగిరి నాగమ్మ (తండ్రి: బుచ్చమ్మ) తమకు సర్వే నెంబర్ 817/36లో భూమి ఉన్నదని, అయితే భూభారతి ఆన్‌లైన్‌లో అది నిషేధిత భూమిగా చూపబడుతోందని తెలిపారు. సమస్యను పరిష్కరించి నిషేధిత భూముల జాబితా నుండి తొలగించాలని కోరారు. ఈ దరఖాస్తును కలెక్టర్ ధరణి అధికారులకు పంపించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జూలూరుపాడు మండలం బేతాళపాడు గ్రామ శివారులో నివాసముంటున్న గుగులోత్ రాందాస్ (తండ్రి: సోమ్లా) తమకు ఉన్న పట్టా భూమిలో చేపల చెరువు నిర్మాణం కోసం మత్స్యశాఖ పథకం కింద ఆర్థిక సహాయం మంజూరు చేయాలని కోరారు. ఈ దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల కోసం జిల్లా మత్స్యశాఖ అధికారికి పంపించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, గృహ నిర్మాణ శాఖ పిడి రవీంద్రనాథ్ తో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాలపై ఎంపీడీవో ఆకస్మిక తనిఖీ



**పినపాక,ఏప్రిల్ 20(ప్రజాజ్యోతి ):**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఐలాపురం వద్ద ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలను ఎంపీడీవో వెంకటేశ్వరరావు ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న భోజన మెనూను పరిశీలించి, ఆహార నాణ్యత, పరిశుభ్రతపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు పోషకాహారం అందించేలా ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పకుండా పాటించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. వంటశాల, నిల్వ గదులను పరిశీలించి శుభ్రత పాటించాలని ఆదేశించారు.పాఠశాలలో విద్యా ప్రమాణాలు, హాజరు శాతం, వసతి సౌకర్యాలపై కూడా ఆయన ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపట్నం సర్పంచ్ స్వప్న, ఆఫీస్ సిబ్బంది బాలకృష్ణ, పాఠశాల సిబ్బంది, పాల్గొన్నారు.

# వైద్య ఖర్చులకు అండగా నిలిచిన "జనం కోసం మనం" సంస్థ

**పినపాక,ఏప్రిల్ 20(ప్రజాజ్యోతి):** పినపాక మండలం సీతంపేట గ్రామానికి చెందిన గుండారపు సమ్మక్క (52) తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. తలలో రక్తం గడ్డ కట్టడంతో ఆమె ఆరోగ్య పరిస్థితి విషమించగా, ప్రస్తుతం ఎంజీఎం వరంగల్ లో చికిత్స పొందుతున్నారు.నిరుపేద కుటుంబానికి చెందిన సమ్మక్కకు వైద్యం కోసం అవసరమైన ఖర్చులు భరించడం కష్టంగా మారింది. రోజువారీ కూలి పనిపై ఆధారపడే కుటుంబం కావడంతో చికిత్స ఖర్చులు భారంగా మారాయి.ఈ విషయం తెలుసుకున్న మణుగూరు పట్టణానికి చెందిన "జనం కోసం మనం" స్వచ్ఛంద సంస్థ స్పందించి రూ.10,000 ఆర్థిక సహాయాన్ని సమ్మక్క కుటుంబ సభ్యులకు అందించింది.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు వేముల భాస్కర్, బండారు సురేష్, ఎస్కే అజారుద్దీన్ పాల్గొన్నారు.



# అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్ల పంపిణీ

**● పారదర్శక సేవలకు నాంది: ఎమ్మెల్యే కోరం కనకయ్య**




**టేకులపల్లి,ఏప్రిల్20,ప్రజాజ్యోతి:** అంగన్వాడీ సేవలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్మార్ట్‌ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా టేకులపల్లి మండలంలోని అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్లు ఎమ్మెల్యే కోరం కనకయ్య పంపిణీ చేశారు. సుక్కలా బోడు రైతు వేదికలో ఐసిడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ కే యం తార అధ్యర్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలకు పోషకాహారం అందించడం, మంచి అలవాట్లు పెంపొందించడం వంటి విషయాల్లో అంగన్వాడీ టీచర్ల పాత్ర కీలకమని అన్నారు. గర్భిణీలు,చిన్నారులకు అందించే సేవలు పూర్తిగా పారదర్శకంగా ఉండాలని సూచించారు.అంగన్వాడీ సిబ్బందికి స్మార్ట్‌ఫోన్లు అందించడం ద్వారా సేవల నిర్వహణ మరింత సమర్థవంతంగా మారుతుందని అభిప్రాయపడ్డారు.రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క అంగన్వాడీ వ్యవస్థను ప్రభుత్వం బలోపేతం చేస్తోందని తెలిపారు.ప్రతి చిన్నారి బడిబాట పట్టాలంటే అంగన్వాడీ టీచర్ల కృషి అత్యంత అవసరమని పేర్కొన్నారు.అంగన్వాడీ సిబ్బంది సమస్యలు ప్రభుత్వం పరిశీలనలో ఉన్నాయని,త్వరలోనే పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డిస్టిక్ లెవెల్ ఆఫీసర్ స్వర్ణలత,ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ బోడా మంగీలాల్ నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, చుక్కలబోడు సర్పంచ్ బానోత్ రామ నాయ క్,ప్రాజెక్టు సూపర్వైజర్ బి. నిర్మల,కే.అనురాధ,ఎండీ ఖలీదా బేగం,వాసవి, హిమ బిందు, విజయ్ కుమారి,పుష్ప, అన్నపూర్ణ,అంగన్వాడీ సిబ్బంది, తల్లులు,ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధు సహా పథకాల కోసం ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి

- వ్యవసాయ అధికారి బాబురావు



**ఇల్లెందు, ఏప్రిల్ 20, ప్రజాజ్యోతి:**మండలంలోని చల్లసముద్రం గ్రామంలోని మీ సేవ కేంద్రంలో సోమవారం నిర్వహించిన ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు కార్యక్రమానికి వ్యవసాయ శాఖ అధికారి బాబురావు హాజరయ్యారు. అనంతరం రైతులతో సమావేశమై ఫార్మర్ రిజిస్ట్రీ ప్రాధాన్యత, నమోదు విధానం, ప్రభుత్వ పథకాల లబ్ధి వంటి అంశాలపై విపులంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలని సూచించారు. వచ్చే వర్షాకాలం సీజన్ నుంచి ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసిన రైతులకు మాత్రమే రైతుబంధు సహా ప్రభుత్వ పథకాల లబ్ధి అందుతుందని స్పష్టం చేశారు. అదేవిధంగా పంట బీమా, వరి కొనుగోలు, పత్తి, మిర్చి, మొక్కజొన్న వంటి పంటల కొనుగోలు, యూరియా, ఇతర ఎరువుల సరఫరా వంటి సేవలు కూడా నమోదు చేసిన రైతులకు మాత్రమే అందుతాయన్నారు.ఆధార్, భూమి వివరాలు, బ్యాంక్ ఖాతా వివరాలతో సమగ్రంగా నమోదు చేయడం ద్వారా ప్రభుత్వ సేవలు పారదర్శకంగా, వేగవంతంగా రైతులకు చేరుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ లాల్ చంద్, ఏఓ సతీష్, మీ సేవ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



**ఇల్లందు, ఏప్రిల్ 20, ప్రజాజ్యోతి:**తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలను సోమవారం ఇల్లందు పట్టణంలో తెలుగు తమ్ముళ్లు ఘనంగా నిర్వహించారు. ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ ఆధ్వర్యంలో పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి నిర్వహించారు. ముందుగా స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ముద్రగడ వంశీ మాట్లాడుతూ 76వ ఏట అడుగుపెడుతున్న నారా చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో నిండిన నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ఆయన 28 ఏళ్ల వయసులోనే మంత్రిగా బాధ్యతలు స్వీకరించి, సుమారు 9 సంవత్సరాలు 9 నెలలు ముఖ్యమంత్రిగా, 13 సంవత్సరాలు ప్రతిపక్ష నేతగా రాష్ట్రానికి సేవలందించిన విషయాన్ని గుర్తుచేశారు. తన దూరదృష్టి, విజన్‌తో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడిగా చంద్రబాబు నాయుడు నిలిచారన్నారు. హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో నిలిపి, అంతర్జాతీయ కంపెనీలను ఆకర్షించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ప్రస్తుత రాజకీయ నాయకులకు ఆయన ఓర్పు, క్రమశిక్షణ ఆదర్శమని, రాబోయే కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు దేశం పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చి, చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి అవుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్యామ్ తివారి, దాసరి గోపాలకృష్ణ, చిలిమల బాబు, రవి, దేవరకొండ నవీన్, కామ ప్రణయ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# మంచి పుస్తకాలను మించిన నేస్తం మరొకరు లేరు

- సాహిత్యం మనిషిని ఆలోచింప చేస్తుంది... ఎమ్మెల్యే జారే ఆది నారాయణ
- ప్రభాకరాచార్యులు రచించిన " కలికలు" పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే జారే





**అశ్వారావుపేట, ఏప్రిల్ 20, ప్రజా జ్యోతి :** మంచి పుస్తకాలను మించిన నేస్తం మరొకరు లేరని సాహిత్యం మనిషి ఆలోచనలను మెరుగుపరచడమే కాకుండా సమాజం నడవడికలో మంచి మార్పులను తీసుకొస్తుందని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. భానుదయ సాహిత్య సంస్కృతిక సంస్థ, మండల విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ప్రభాకరాచార్యులు రచించిన "కలికలు" పుస్తక ఆవిష్కరణ అంకిత మహోత్సవానికి ఎమ్మెల్యే జారే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ విజ్ఞానాన్ని అందించేందుకు పుస్తకాలు ఎంతో దోహదపడతాయని, ప్రతి విద్యార్థి మంచి పుస్తకాలను చదవడం వల్ల విజ్ఞానంతో పాటు తమ నడవడికలోనూ మంచి మార్పు వస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం సాహిత్య కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో అభినందనీయమని అందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నానన్నారు. "కలకలు" వంటి పుస్తకాలు విద్యార్థులు, యువతలో మంచి చైతన్యాన్ని కలిగిస్తాయన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. పుస్తక రచయిత ప్రభాకరాచార్యులు మాట్లాడుతూ సమాజంలోని అనేక కోణాలను ఈ కలికలు పుస్తకంలో ప్రతిబింబించేందుకు ప్రయత్నించానని, చదివే పాఠకులకు ఉపయోగకరమైన ఆలోచనలను సాహిత్యం ద్వారా అందించడమే తన రచనల ముఖ్య ఉద్దేశమన్నారు. మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ, ఆత్మ కమిటీ చైర్మన్ వీరభద్రరావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిన్నంశెట్టి సత్యనారాయణ, సీనియర్ నాయకులు తుమ్మ రాంబాబు, జూపల్లి ప్రమోద్, నండ్రు రమేష్, ఎంఈఓ ప్రసాదరావు, మైనార్టీ ప్రిన్సిపల్ సంగీత, సాహిత్య అభిమానులు, జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


## విద్యుత్ సౌధ ముట్టడి జయప్రదం చేయండి

- చలో విద్యుత్ సౌధకు కార్మిక వర్గం తరలిరావాలి
- సిఐటీయు బ్రాంచ్ సెక్రటరీ వల్లూరు వెంకటరత్నం



**మణుగూరు, ఏప్రిల్ 20, (మణుగూరు) :** సింగరేణి సంస్థకు విద్యుత్ సంస్థల నుండి రావాల్సిన బకాయిలు పెరిగిపోతున్నందున వాటి వసూలకై సింగరేణి సంస్థ పరిరక్షణకై సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటీయు) ఆధ్వర్యంలో ఏప్రిల్ 28న హైదరాబాద్ లో చలో విద్యుత్ సౌధ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు మాచారపు లక్ష్మారావు, వల్లూరు వెంకటరత్నం పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక యూనియన్ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. కార్మికులు కష్టపడి పనిచేసి సింగరేణిని లాభాల్లోకి తీసుకొని వచ్చినప్పుడు తమ గొప్పతనంగా చెప్పుకునే ప్రభుత్వాలు వారి ఆధ్వర్యంలోని విద్యుత్ సంస్థల నుండి రావాల్సిన బకాయిలు పేరుకుపోతుంటే వాటి వసూలుపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. బకాయిలు పెరిగి పోతున్నందున నిధుల కొరతతో కార్మికులకు నాణ్యమైన పని ముట్లు అందించలేకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. అదేవిధంగా వైద్య సదుపాయాలు కల్పించలేకపోవడం, క్వార్టర్ల రిపేరు, క్వార్టర్ లేని కార్మికులకు ఇంటి కిరాయి చెల్లించకపోవడం వంటివి చేస్తూ కార్మికులను ఇబ్బందులకు గురిచేయడం చేస్తున్నారని ఆరోపించారు. బకాయిలు ఉన్న సంస్థలకు సింగరేణి నుండి బొగ్గు సరఫరా, ఎస్టిపిపి నుండి విద్యుత్ ఇవ్వడం నిలిపి వేయాలని సూచించారు. సింగరేణికి వచ్చిన లాభాల నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డివిడెంట్లు, సిఎస్ఆర్, డిఎంఎఫ్ట్ నిధులు తీసుకోవడంలో చూపే శ్రద్ధ సింగరేణి బకాయిల వసూలలో ప్రభుత్వాలు చూపెట్టి సింగరేణి సంస్థను ఆర్థికంగా బ్రతికించాలని కోరారు. అసెంబ్లీలో బకాయిల గురించి మాట్లాడకుండా నిరాశకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ప్రకటించిన మెడికల్ బోర్డును సైతం ఏర్పాటు చేయించలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని విమర్శించారు. బకాయిలు వసూలు చేసుకోకుండా ఎన్ని లాభాలు వచ్చినా ఫలితం ఉండదని తెలిపారు. ఇప్పటికే సింగరేణి యాజమాన్యం కార్మికుల వేతనాలు ఇతర ఆర్థిక అవసరాల దృష్ట్యా బ్యాంకుల చుట్టూ తిరుగుతుండడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దీంతో సింగరేణి బకాయిలు పెరగడంతోపాటు తెచ్చుకున్న అప్పులకు వడ్డీలు కట్టడం వంటి వాటి వలన సింగరేణికి మరింత నష్టం కలిగే అవకాశం ఉందని తెలిపారు. సింగరేణిపై గొప్పలు చెప్పే ప్రజా ప్రతినిధులు అవసరమైతే బకాయిలు ఇప్పించి సింగరేణిని కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు విల్సన్ రాజ్, మహమ్మద్ ముజఫర్, సాయి కృష్ణ, సుమన్, విజయ్ యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉచిత కంటి శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం



**ఇల్లందు, ఏప్రిల్ 20, ప్రజాజ్యోతి:**పట్టణంలోని ఇందిరానగర్ మార్గదర్శిని హైస్కూల్ లో సోమవారం శరత్ మ్యాక్స్ విజన్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి అవయవాల్లో ముఖ్యమైనవి నేత్రాలోని తెలిపారు. నేత్రాలను కాపాడుకోవాలని చిన్నచిన్న సమస్యలను విస్మరించకుండా వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరం వల్ల ఎంతోమంది కంటి పరీక్షలను ఉచితంగా చేయించుకునే అవకాశం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి, వైస్ చైర్మన్ పెండేల రాజు, 9, 10 వార్డు కౌన్సిలర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాస శ్రీనివాస్, నాయకులు వెంకటేశ్వరరావు, గందె సదానందం, అంజిబాబు, సంపత్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్‌గా భీమవరపు వెంకటరెడ్డి



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 20, ప్రజా జ్యోతి,** లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్‌గా భీమవరపు వెంకటరెడ్డిని ఎంపిక చేసినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు కమలా రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏజెన్సీ ఏరియాలో లయన్స్ క్లబ్ సేవలను విస్తృతపరచాలని సేవా కార్యక్రమాలు చేయడంలో క్లబ్బు ముందుండాలని తెలిపారు. జోన్ చైర్మన్ గా అవకాశం కల్పించిన అధ్యక్షులు కమలా రాజశేఖర్, ఫాస్ట్ ప్రెసిడెంట్ జగదీష్, యోగి సూర్యనారాయణ, చావ లక్ష్మీనారాయణ, పరిమి సోమశేఖర్, చల్లగుళ్ల నాగేశ్వరరావులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పోలారం గ్రామంలో ఘనంగా శ్రీ సీతారామ శివాలయ విగ్రహ ప్రతిష్ట





- పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

**ఇల్లెందు, ఏప్రిల్ 20, ప్రజాజ్యోతి:** మండలంలోని పోలారం గ్రామంలో శ్రీ సీతారామ, శివాలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. గ్రామ ప్రజలు, ఆలయ నిర్వహకుల ఆహ్వానం మేరకు ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యులు కోరం కనకయ్య హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. గ్రామాభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఎల్లప్పుడూ సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, సర్పంచ్ జర్పల అంజలి, ఉప సర్పంచ్ ధారవత్ చంద్రశేఖర్, నాయకులు కిన్నెర నర్సయ్య, మోడెం నవీన్, మోడెం సమ్మయ్య, వజ్జ సమ్మయ్య, బానోత్ రమాదేవి, బండి ఆనంద్, దండుగుల శివ పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 20 ,ప్రజాజ్యోతి,** ఎండ వేడిమిని సైతం లెక్కచేయకుండా వివిధ ఆదివాసి గిరిజన గ్రామాలనుండి గిరిజన దర్బార్ లో అర్జీలు పెట్టుకునే ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించే విధంగా ఐటీడీఏ యూనిట్ అధికారులు కృషి చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో యూనిట్ అధికారుల సమక్షంలో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు పొడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, భూ సమస్యలు, స్వయం ఉపాధి పథకాల రుణాల కొరకు, పట్టా భూములకు రైతుబంధు రుణాల కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఆర్థిక సహాయం కొర కు దరఖాస్తు చేసుకున్నారన్నారు. అలాగే దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక వేసులుబాటు కల్పించుట కొరకు, ట్రైకార్ రుణాలు, గిరి వికాసము ద్వారా సోలార్ సౌర విద్యుత్ కనెక్షన్లు ఇప్పించుటకు, పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం కొరకు, వ్యవసాయ భూములకు కరెంటు బోరు మోటార్ ఇప్పించుటకు దరఖాస్తులందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ డి సి ఆనంద్ కుమార్, మిషన్ భగీరథ ఏఈ నారాయణరావు, ఎల్ టి ఆర్ డిటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన బార్ అసోసియేషన్ సభ్యులు

**కొత్తగూడెం, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి )**కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్ కుమార్ ముధల్కర్ ఆధ్వర్యంలో న్యాయవాదుల బృందం సోమవారం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా న్యాయవాదులు, న్యాయవ్యవస్థకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. కొత్తగూడెంలో నూతన కోర్టు భవన సముదాయం నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం చేపట్టాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా త్వరలోనే పనులు ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు కిరణ్ కుమార్ తెలిపారు. అలాగే జిల్లా జైలు ఏర్పాటు విషయాన్ని కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా సంబంధిత అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఇందుకు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఇటీవల జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో గెలుపొందిన అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధమ ఉపాధ్యక్షులు షార్జాన్ పర్వీన్, రెండొవ ఉపాధ్యక్షులు కటూరి సంజీవరావు, ప్రధాన కార్యదర్శి గడిపల్లి మహేష్, సంయుక్త కార్యదర్శి గడదాసు నాగరాజు, కోశాధికారి సంధ్యారాణి, క్రీడా కార్యదర్శులు బానోత్ దేవదాస్, నాకెరకంటి ఉమ, గ్రంథాలయ కార్యదర్శి దొడ్డా ప్రసాద్, మహిళా ప్రతినిధి మల్లెల ఉషారాణి, సింగరేణి ప్యానెల్ న్యాయవాది రమేష్ కుమార్ మక్కడ్, న్యాయవాదులు భాగం మాధవరావు, పప్పుల ప్రసాద్, కాసాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## రైతు మహాసభలకు తరలి రండి

- ఈనెల 23న జరిగే ప్రారంభ సభను విజయవంతం చేయాలి



**భద్రాచలం టౌన్ , ఏప్రిల్ 20 , ప్రజాజ్యోతి,** ఈనెల 23 24 25 తేదీలలో కొత్తగూడెం పట్టణంలో జరగనున్న తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మూడవ మహాసభలను జయప్రదం చేయాలని మహాసభల సందర్భంగా 23 వ తారీఖున జరిగే ప్రారంభ సభకు వేలాదిగా తరలి రావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని 11 14 వార్డు కమిటీల ఆధ్వర్యంలో రైతు మహాసభల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలోనే మొట్టమొదటిసారిగా రైతు సంఘం రాష్ట్ర మహాసభలు కొత్తగూడెంలో జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభలకు రైతు సంఘం అఖిలభారత అధ్యక్ష కార్యదర్శులు అశోక్ దావలె విజ్జు కృష్ణన్ తోపాటు ప్రధాన నాయకత్వం పాల్గొంటున్నారని అన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ మహాసభలలో దేశవ్యాప్తంగా రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా చర్చిస్తారని అన్నారు. భవిష్యత్తులో రైతు సమస్యల పరిష్కారం కోసం నిర్వహించబోయే పోరాటాలను రూపొందిస్తారని నర్సారెడ్డి స్పష్టం చేశారు. మోడీ తీసుకొచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఆల్ ఇండియా కిసాన్ మహాసభ నిర్ణయాత్మక పాత్ర పోషించిందని మహోత్ర ఉద్యమం తర్వాత జరిగే రాష్ట్ర మహాసభలు కొత్తగూడెంలో జరగటం ప్రత్యేకమని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఈ మహాసభలు వేదిక కానున్నాయని ఎన్నో ప్రత్యేకతలు కలిగిన ఈ మహాసభల విజయవంతనికై పార్టీ శ్రేణులు విస్తృతంగా కృషి చేయాలని నర్సారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు పారిల్లి సంతోష్ కుమార్ సభ్యులు పుణ్యవతి గణపతి అమ్మ సావిత్రమ్మ స్వరూప శివకుమారి తడికల కుమారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతులకు మద్దతు ధరే లక్ష్యం



**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 20 ( ప్రజాజ్యోతి )**మొక్కజొన్న రైతులకు మద్దతు ధర కల్పించి వారిని ఆర్థికంగా ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు దళారుల మోసాలకు గురికాకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలనే వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందేందుకు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అన్నారు. రైతుల సౌకర్యార్థం నియోజకవర్గంలో రెండు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తూకం, చెల్లింపుల్లో పారదర్శకత ఉండాలని ఆదేశించారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శిరీష, ఆర్ఐ కృష్ణ, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## దుర్గాపూర్ ఎన్ఐటీలో సీటు సాధించిన వాగే సంధ్య

- రూ.50 వేలు ప్రోత్సాహకం అందజేసిన ఐటీడీఏ పీవో



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 20, ప్రజాజ్యోతి,**దుమ్ముగూడెం మండలంలోని మారుమూల పేరాయిగూడెం గ్రామంకు చెందిన వాగే సంధ్య పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని దుర్గాపూర్ ఎన్ఐటీలో బీటెక్ సాధించడం పట్ల భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాల్ అభినందించారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన ఆదివాసి బాలిక పట్టుదలతో, ఏకాగ్రతతో మొక్కవోని దీక్షతో ప్రభుత్వ పాఠశాలలో చదివి బీటెక్ ఎన్ఐటీలో సీటు సంపాదించిన వాగే సంధ్య తోటి విద్యార్థినిలకు స్ఫూర్తి నింపడానికి మార్గదర్శకురాలిగా నిలవడం చాలా సంతోషమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. సోమవారం నాడు ఐటీడీఏ సమావేశ మందిరంలో ఆమె బీటెక్ ఎన్ఐటి కోర్స్ చదవడానికి ఐటీడీఏ ద్వారా ప్రోత్సాహకంగా 50 వేల రూపాయల చెక్కును బాలిక తల్లిదండ్రులకు అందించారు. చెక్కు అందించిన అనంతరం బాలిక తల్లిదండ్రులను అభినందిస్తూ ఖాళీ సమయంలో క్రింది తరగతి విద్యార్థినిలకు తప్పనిసరిగ ఆమె యొక్క ప్రతిభను వారికి తెలియజేసి చదువు పట్ల మక్కువ కలిగేలా స్ఫూర్తి నింపాలని, తల్లిదండ్రుల మీద ఆర్థిక భారం మోపకుండా నెలకు కొంత ఆర్థిక వెసులు బాటు చేసుకోవడానికి ప్రయత్నించాలని బాలికకు తెలియజేయాలని ఆయన తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ పాల్గొన్నారు.

## ముత్తంగి అలంకారంలో దర్శనమిచ్చిన భద్రాద్రి రామయ్య



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 20 , ప్రజా జ్యోతి,** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో సోమవారం స్వామి వారు ముత్తంగి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సమయంలో అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యహావచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు. అనంతరం కల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామి వారి మూలవరుల దర్శనంతోపాటు అన్నప్రసాదం అందజేశారు.

# ఎన్నికలు ఏవైనా గెలుపు మనదే కావాలి

- భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చీమల మర్రి మురళీకృష్ణ



**చర్ల, ఏప్రిల్ 20: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో సోమవారం ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేలా శ్రేణులు కంకణబద్ధులు కావాలని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చీమలమర్రి మురళి పిలుపునిచ్చారు. చర్లలో విజయకుమార్ నాయుడు అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లా డారు.ఈ సందర్భగా వారు మాట్లా డుతూ నిబద్ధతతో పని చేసే కార్యకర్తలే పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తారని ఆయన పేర్కొన్నారు. పదవులు ఆశించకపోయినా పార్టీ తనకు బాధ్యతలు అప్పగించిందని, అందుకు కృతజ్ఞతతో పని చేస్తానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తోందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని తెలిపారు. పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావు గతానికి భిన్నంగా అభివృద్ధి లక్ష్యంతో పనిచేస్తున్నారని మురళి అభిప్రాయపడ్డారు. సన్నబియ్యం పంపిణీ ద్వారా పేదల ఆకలి తీర్చుతున్న ప్రభుత్వం దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన పేర్కొన్నారు.రానున్న పరిషత్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ విజయఢంకా మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలిన లంక రాజు, పొట్రు బ్రహ్మానంద రెడ్డి, గుండె పూడి భాస్కరరావు, ఇర్పా వసంత్, తాటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## టీడీపీ ఆధ్వర్యంలో ఏపీ సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 20 , ప్రజాజ్యోతి,** భద్రాచలంలో సోమవారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు భద్రాచలం టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రామాలయంలో చంద్రబాబునాయుడు గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఆయన కుమారుడు నారా లోకేష్, బ్రాహ్మణి, దేవాన్షు పేరిట సైతం పూజల జరిపారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు కొడాలి శ్రీనివాస్, తాళ్లూరి చిట్టిబాబులు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర సీఎంగా చంద్రబాబు పని చేసిన కాలంలో భద్రాచలం కరకట్ట నిర్మాణం, రామాలయం అభివృద్ధితో పాటు లొట్టిపిట్టగండి వరకు రోడ్ల న ఇర్మాణం, పీహెచ్‌సీల నిర్మాణం, శబరి వంతెన నిర్మాణం, తాలిపేరు బ్రిడ్జితో పాటు భద్రాచలం ఏజెన్సీలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు రేపాక రాంబాబు, కార్యదర్శిలు ఆదినారాయణ రాజమండ్రి అచ్యుతరావు, ఊకే చిట్టమ్మ, నూటలపాటి దాసయ్య, పోటు వెంకటేశ్వర్లు, కొండవీటి అశోక్, ఎం వెంకటేశ్వర్లు, కొండవీటి చిరంజీవి, కొండవీటి రమేష్, కొర్లపాటి రాము పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు యూనిఫామ్స్ పంపిణీ



**కొత్తగూడెం, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి )** సింగరేణి కొత్తగూడెం రీజియన్ ఎక్స్ ప్లోరేషన్ కాంట్రాక్ట్ కార్మికులకు ఏఐటీయూసీ నాయకుల చేతుల మీదుగా యూనిఫామ్స్ పంపిణీ చేశారు. కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలోని ఎక్స్ ప్లోరేషన్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కె.డబ్ల్యూ. కిష్టాఫర్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ ) కార్పొరేట్ బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ సామల రాము మాట్లాడుతూ ఎక్స్ ప్లోరేషన్ విభాగంలో కష్టపడుతున్న కాంట్రాక్ట్ కార్మికులకు యూనిఫామ్స్ అందించడం యూనియన్ కృషి ఫలితమని తెలిపారు. యూనిఫాం సరఫరా చేసిన కాంట్రాక్టర్ కె. చందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ బండి సదానందం, అసిస్టెంట్ సెక్రటరీ దావ వెంకటేశ్వర్లు, టెక్నికల్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎల్ ఉమామహేశ్వర రావు, యూనిట్ ఇంచార్జ్ జి బాబురావు (డ్రిల్లర్), పిట్ డెలిగేట్స్ ఎం తిరుమల రావు, గంట నరసింహారావు, డ్రైవర్స్ యూనియన్ ప్రెసిడెంట్ జే మధు, కాంట్రాక్ట్ వర్కర్స్ జి రమేష్, సాంబశివరావు, పి రమేష్, పి బాలకృష్ణ, ఎండి సర్వరుద్దీన్, కే బాబురావు, బోస్, వీరస్వామి, పవన్ కుమార్, కార్తీక్ పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో వరి కోత మిషన్ దగ్ధం



**చర్ల, ఏప్రిల్ 20: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో సోమవారం బోధనెల్లి శివారులో వరి కోతలు కోస్తున్న సమయంలో ఒక్కసారిగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించడంతో వరి కోత మిషన్ మంటల్లో చిక్కుకుని పూర్తిగా దగ్ధమైంది. స త్యనారాయ ణ పురానికి చెందిన రాంపండు అనే వ్యక్తికి చెందిన ఈ మిషన్ పొలంలో పనిచేస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. మంటలు వేగంగా వ్యాపించడంతో యంత్రం పూర్తిగా కాలిపోయింది. ప్రమాదాన్ని గమనించిన డ్రైవర్ వెంటనే కిందకు దూకడంతో ప్రాణాపాయం తప్పింది.

## ఐడీఓసీలో లంబాడీ సంస్కృతి విగ్రహాలు ఏర్పాటు చేయాలి



**కొత్తగూడెం, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) ప్రాంగణంలో లంబాడీ గిరిజన సంస్కృతిని ప్రతిబింబించే విగ్రహాలను ఏర్పాటు చేయాలని సేవాలాల్ సేన డిమాండ్ చేసింది. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో అధిక జనాభా కలిగిన లంబాడీ తెగకు ప్రత్యేకమైన సంస్కృతి, సంప్రదాయాలు ఉన్నాయని తెలిపారు. కొత్తగా నిర్మించిన కలెక్టరేట్ ప్రాంగణంలో అన్ని వర్గాల ప్రాతినిధ్యం ఉండాల్సిన అవసరం ఉందన్నారు. సుందరీకరణలో భాగంగా లంబాడీ మహిళల సంప్రదాయ దుస్తులు, నృత్యాలను ప్రతిబింబించే విగ్రహాలు ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లాకు వచ్చే సందర్శకులకు గిరిజన సంస్కృతి పరిచయం అయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరపండి... న్యూ డెమోక్రసీ



**గుండాల. మార్చి 20. ప్రజా జ్యోతి.** ప్రపంచ కమ్యూనిస్టు ప్రజా నాయకుడు లెనిన్ జయంతి రోజున ఏప్రిల్ 22 సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ ఆవిభవించిందని ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గ్రామ గ్రామాన ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవాలని న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి ఆర్ఎం నారాయణ పిలుపునిచ్చారు సోమవారం మండల కేంద్రంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు 1969 ఏప్రిల్ 22న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆవిర్భవించిందని, నాటినుండి దున్నేవానికి భూమి కావాలని, మనిషిని వేరొక మనిషి దోస్కో కూడదని, అసమానతలు లేని అనేక పోరాటాలు నిర్వహిస్తూ వస్తుందని ఆయన అన్నారు ఈ పోరాటాలలో అనేకమంది వీరులు నేలకొరిగారని ఆ వీరులను స్మరించుకుంటూ వారి స్మృతులను గుర్తు చేసుకుంటూ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవాలన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ ప్రజలలో పేదరికం పోవడం లేదని పేదల బతుకులు మారాలంటే ఎర్రజెండానే మార్గమన్నారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కొమరం సీతారాములు వ్యాసారపు వెంకన్న గడ్డం లాలయ్య లాలు మంగన్న పెంటన్న పరిష్క రవి మానాల ఉపేందర్ ఈసం కృష్ణ తాటి రమేష్ నరసింహారావు భూక్య వెంకన్న దుగ్గి శేఖర్ కుంజ నగేష్ తదితరులు పాల్గొన్నారు

## సమాజ సేవకుల సేవలకు బీజేపీ గౌరవం



**లక్ష్మీదేవిపల్లి , ఏప్రిల్ 20 ( ప్రజాజ్యోతి )** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ముగింపు వారోత్సవాల సందర్భంగా ఎస్సీ, ఎస్టీ సమాజానికి సేవలందించిన ప్రముఖులను బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. లక్ష్మీదేవిపల్లిలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సత్కారాలు చేశారు. కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుంజా ధర్మారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ఎస్సీ, ఎస్టీ సంఘ నాయకులు, విద్యావేత్తలు, సామాజిక సేవకులు, దళిత మహిళా నాయకురాళ్లను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగంతో దేశానికి బలమైన ప్రజాస్వామ్య పునాదులు వేశారని అన్నారు. రాజ్యాంగం ద్వారా సమానత్వం, స్వేచ్ఛ, మానవ హక్కులు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. సమాజ సేవలో ముందుండే వారిని ప్రోత్సహించడం పార్టీ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సిబ్బందికి సెల్‌ఫోన్లు పంపిణీ





**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి )** అంగన్‌వాడీ సేవల వేగవంతానికి డిజిటలైజేషన్ ఎంతో దోహదపడుతుందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బందికి నూతన సెల్‌ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీల పనితీరులో సాంకేతికత కీలక మార్పులు తీసుకువస్తుందని క్షేత్రస్థాయిలో పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. చిన్నారులు, గర్భిణీ తల్లుల ఆరోగ్య సంరక్షణలో అంగన్‌వాడీల పాత్ర ముఖ్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అట్టడుగు వర్గాలకు చేరవేయడంలో కార్యకర్తలు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నూతన సెల్‌ఫోన్లతో క్షేత్రస్థాయి నివేదికల నమోదు సులభతరం అవుతుందని ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయడం వల్ల సేవల్లో జాప్యం తగ్గుతుందని తెలిపారు. అంగన్‌వాడీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శిరీష, ఆర్ఐ కృష్ణ, హరీష్, సిపిఐ మండల కార్యదర్శి దీటి లక్ష్మిపతి, నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, రాంబాబు, లక్ష్మణ్, కళ్యాణి, పాషా, చింటూ, నూనావత్ గోవిందు, మిర్యాల రాము, ప్రసాద్, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.





# కూడు పెట్టని... కులవృత్తి

- వేసవిలో ప్రతి ఇంట్లో చల్లని కుండ
- టీ స్టాల్లో కుండ చాయ్ స్పెషల్
- పురాతన వస్తువుల వైపు మొగ్గు
- సీజన్ వచ్చినప్పుడే అమ్మకాలు
- ఆశించిన మేర ఆదాయం లేక అవస్థలు

**ఆధునిక యుగంలో మట్టి పాత్రల వాడకం తగ్గిందనే చెప్పొచ్చు. దింతో కుల వృత్తులను నమ్ముకొని జీవనం సాగిస్తున్న వారికి ఆకలి కేకలు తప్పడం లేదు.. ప్రస్తుతం ఏ ఇంట చూసినా ఫ్రిజ్ లు, లోహపు పాత్రలే దర్శనమిస్తున్నాయి. ప్రస్తుతం ఎండలు మండుతుండ డంతో చల్లని కుండ నీళ్లను తాగేందుకు జనాలు ఇష్టపడుతుంటారు. టీ స్టాల్ లో కూడా కుండ చాయ్ స్పెషల్ కాగా... పెరుగు షాపుల్లో కుండ పెరుగుకు భలే గిరాకీ ఉంటుంది. మోడ్రన్ యుగంలో కుండల వాడకం పెరిగినప్పటికి ఆశించిన స్థాయిలో ఆదాయం రావడం లేదని కుమ్మరులు అంటున్నారు.**

● ఇల్లందు, ప్రజాజ్యోతి

అయితే నిపుణులు మాత్రం మట్టి కుండలను వాడడం వలన ఆరోగ్య సమస్యలు దూరమవుతా యని సూచిస్తున్నారు.... ఆధునిక యుగంలో అలం కార వస్తువులుగా అనేక మట్టి పాత్రలు పట్టణాల్లో కనబడుతున్నాయి. పెద్ద పెద్ద కూజాల వంటి పాత్రలు వాటిపై అనేక అలంకారాలతో పువ్వులు మొదలగు వాటితో ఎంతో అందంగా కనబడుతు న్నాయి. నీళ్లకు కూజాలు, కుండలు, దీపావళికి ప్రమీదల కొరకు మట్టి పాత్రలు పట్టణాలలో ఇప్ప టికీ కనబడుతూనే ఉన్నాయి. అంతరించి పోతున్న కుమ్మరి వృత్తికి పాత వాసనాలు తెలియజేయడానికి ఇవే ఆధారాలు.

**కుమ్మరి వామి అనగా..**

ఆరిన కుండలను కాల్చడానికి ఉపయోగించే ఒక పొయ్యి లాంటిది ఇది అర్ధ చంద్రాకారంలో ఉండి మధ్యలో సుమరు మూడడుగల ఎత్తు ఉండి కింద ఒక అడుగు కైవారంలో ఒక రంధ్రం ఉండి ఒక్క డుగు మందంతో గోడ ఉండి ఆ గోడ రానురాను ఎత్తు చివరకు భూ మట్టానికి ఉంటుంది. దీనినే కుమ్మరి వామి అంటారు. ఆరిన కుండలను ఇందులో నిండుగా వరుసగా పేర్చిన తర్వాత అన్ని కుండలను కలిపి పైన చెత్త, ఇతర ఆకులు, అలుము లతో కప్పులాగా వేసి దానిపై బురద మట్టితో ఒక పొరలాగ అంతటికీ ఒక కప్పు వేస్తారు. ఇప్పుడు ముందున్న రంధ్రంలో చెత్త, కంపలు మొదలగునవి వేసి మంట పెడతారు. అలా సుమారు ఒక రోజు కాల్చి ఆ తర్వాత దాన్ని అలాగే వదిలేస్తారు. ఆ వామి చల్లారిన తరువాత ఒక వైపున మెల్లిగా పై నున్న కప్పును తొలగించి తనకు కావాల్సిన కుండలను తీసుకుంటారు. ఆవిదంగా కుమ్మరి కుండలను తయారు చేస్తారు.

**మట్టి కుండ ప్రత్యేకతలు..**

మట్టి కుండలు గతంలో ప్రతి ఇంట్లోను అత్యవ సరం. నీళ్లు తాగే గ్లాసులు తప్ప ఇంకొన్ని చిన్న వస్తు వులు తప్ప మిగతావన్ని మట్టితో చేసినవే అదొక సాంప్రదాయం. మట్టి కుండల్లో చేసిన వంటలు రుచిగా ఉంటాయని నమ్మేవారు. ఆ తర్వాత కొంత కాలానికి లోహ పాత్రలు వచ్చినా కొన్ని వంటలను మట్టి పత్రాలతోనే వండేవారు. అలా వంటింటి పాత్రలే కాక ఇళ్లలో ధాన్యం నిల్వ చేసుకునే పెద్ద వస్తువులైన ఓడ, కాగు బాన,నీళ్ల తొట్టి, పొంత మొద లగునవి కూడా మట్టితో చేసినవే. ప్రస్తుతం ఇటువం టివి చాలా వరకు కనుమరుగయ్యాయి. కొన్ని ఇళ్లలో పాతవి కొన్ని ఇప్పటికి కనబడతాయి. కరోనా మహమ్మారి పుణ్యమా అంటూ ప్రతి ఇంట్లో కుమ్మరి కుండలు వచ్చాయి. ఇంట్లో ఫ్రిజ్ ఉన్న నీరు తాగడం చాలా వరకు తగ్గించుకున్నారు. అంతే కాకుండా బిర్యానీ సెంటర్లలో కూడా కుండ బిర్యానీ



చేస్తున్నారు. గతంలో మన తాతలు, తల్లులు కుండ లలో వంట చేసుకునే వాళ్ళం అని చెబితే విన్నాం. ఇప్పుడు పలు దుకాణాల సముదాయాలలో ప్రస్తుతం చూస్తూ ఉన్నాం. రాబోయే తరంలో పాత రోజులు రావచ్చేమో అందుకే ఆధునిక ఉరుకుల పరుగుల జీవితంలో కూడా ఆరోగ్య సమస్యలు తలె త్తుతున్నాయని ప్రజలు అర్థం చేసుకోవాలి.. ఏది ఏమైనా ప్రస్తుత కాలంలో కొంత మేరకైనా మట్టి పాత్రలను వాడి కుమ్మరులకు ఉపాది కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.





## నాయకపోడు తెగకు ప్రత్యేక సీరియల్ నంబర్ కేటాయించాలి: కలెక్టర్‌కు వినతి

- తప్పుడు జనాభా లెక్కల వల్ల అన్యాయం జరుగుతోంది - తంబళ్ల రవి ఆవేదన





**దమ్మపేట, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి ):** నాయకపోడు తెగ ఉనికిని కాపాడాలని, ప్రభుత్వ లెక్కల్లో తమకు ప్రత్యేక గుర్తింపునివ్వాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ నాయకపోడు కులస్థులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ శ్రీ అంకిత్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకపోడు కుల నాయకుడు తంబళ్ల రవి మాట్లాడుతూ.. ప్రభుత్వ గణాంకాల్లో నాయక పోడు జనాభాను కేవలం 16,000గా చూపడం వాస్తవ విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే తమ జనాభా 70,000 పైచిలుకు ఉందని, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 6 లక్షల మంది ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. 1949లో స్వతంత్రంగా ఉన్న నాయకపోడు తెగను, 1950లో గోండు తెగకు ఉపతెగగా మార్చి సీరియల్ నంబర్ 6లో చేర్చడం వల్ల తమ ప్రత్యేక సంస్కృతి, అస్తిత్వం దెబ్బతింటున్నాయని, వెంటనే తిరిగి ప్రత్యేక సీరియల్ నంబర్ కేటాయించాలని కోరారు.రాబోయే కేంద్ర ప్రభుత్వ కుల గణన ,జనగణనలో నాయకపోడు తెగకు ప్రత్యేక కాలమ్ కేటాయించి వివ రాలను నమోదు చేయాలని డిమాండ్ చేశారు.తప్పుడు లెక్కల కారణంగా తమ జాతికి అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్యా, ఉద్యోగ అవకా శాలు కోల్పోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.తమ జాతి హక్కులను కాపాడేందుకు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకపోడు కులస్థులు, యువత, కుల పెద్దలు ,సంఘం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల్లో ప్రతిభ కనబరిచిన క్షేత్ర సహాయకుడికి సత్కారం



**టేకులపల్లి,ఏప్రిల్ 20, ప్రజాజ్యోతి:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా కొనసాగు తున్నాయి.కమిష నర్ ఉత్తర్వుల మేరకు ప్రతిరోజు జరిగే పనుల్లో హాజరు నమోదు ప్రక్రియలో ప్రతిభ కనబరిచిన క్షేత్ర సహాయకులకు వెయ్యి రూపా యల ప్రోత్సాహకం అందజేస్తున్నారు.ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం కొత్త తండా (జి) గ్రామపంచాయతీకి చెందిన క్షేత్ర సహాయకుడు మాలోతు బాలాజీ (188) మంది ఉపాధి హామీ హక్కు దారు లకు ఎన్ఎంఎంఎస్ ఫేస్ అథెంటికేషన్ ద్వారా హాజరు నమోదు విజయవం తంగా నిర్వహించి జిల్లాలో ముందంజలో నిలిచారు. దీనికి గాను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, అడిషనల్ అభివృద్ధి అధికారి చేతుల మీదుగా వెయ్యి రూపాయల నగదు ప్రోత్సాహకంతో పాటు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ , అడిషనల్ డిఆర్డిఓ, క్లస్టర్ సి డి సి, ఎల్ ఆర్ సి, క్లస్టర్ ఏపీడి రాజారత్నం, టెక్నికల్ డిఆర్పి లు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి ఘోర అవమానం

- విగ్రహం కనిపించకుండా చుట్టుముట్టిన జెండాలు, తోరణాలు
- పలుమార్లు హెచ్చరించినా మారని నాయకుల తీరు
- నిద్ర మత్తులో కార్పొరేషన్ యంత్రాంగం?
- ఇకనైనా కొత్తగూడెం మేయర్ స్పందిస్తారా..?
- అంబేద్కర్ విగ్రహ అవమానంపై లీగల్ వార్నింగ్ :- న్యాయవాది మారపాక రమేష్ కుమార్



**కొత్తగూడెం, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్‌లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జరిగిన అవమానం స్థానికంగా తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. విగ్రహం చుట్టూ ఎర్ర జెండా పార్టీకి చెందిన తోరణాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు కట్టడంతో బాబాసాహెబ్ విగ్రహం పూర్తిగా కనిపించని పరిస్థితి నెలకొంది. అట్టడుగు వర్గాల ఆత్మగౌరవ ప్రతీకగా భావించే డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని రాజకీయ ప్రదర్శనలకు వేదికగా మార్చడం తీవ్రంగా అభ్యంతరకరమని ప్రజలు మండిపడుతున్నారు. ఇది ఒక మహనీయుడిని అవమానించడం మాత్రమే కాకుండా దళితుల ఆత్మగౌరవాన్ని నేరుగా దెబ్బతీయడమేనని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ రాజకీయ నాయకుల వైఖరిలో మార్పు కనిపించకపోవడం విమర్శలకు తావిస్తోంది. హెచ్చరించినా లెక్కచేయకుండా వ్యవహరిస్తున్నారని దళిత నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చినా చర్యలు తీసుకోకపోవడంపై కార్పొరేషన్ అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రోడ్లపై జెండాలు, తోరణాలు ఏర్పాటు చేస్తున్నప్పటికీ కనీస హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయలేని దౌర్భాగ్య పరిస్థితి కొత్తగూడెం కార్పొరేషన్ తీరు ఉండటంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదేనా కొత్తగూడెం కార్పొరేషన్ పనితీరు..? అంటూ ప్రశ్నిస్తున్నారు. పోస్టాఫీస్ సెంటర్ వంటి రద్దీ ప్రాంతంలో మహనీయుడి విగ్రహం చుట్టూ ఏర్పాటు చేసిన జెండాలు, బ్యానర్లు, తోరణాలను వెంటనే తొలగించి విగ్రహానికి గౌరవం కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని చర్యలు తీసుకుంటారా..? లేక ప్రజల ఆగ్రహం మరింత పెరిగే వరకు వేచి చూస్తారా..? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇకనైనా కొత్తగూడెం మేయర్ ఈ ఘటనపై స్పందిస్తారా లేదా అన్నది చర్చనీయాంశంగా మారింది.

**అంబేద్కర్ విగ్రహ అవమానంపై లీగల్ వార్నింగ్ :– న్యాయవాది మారపాక రమేష్ కుమార్**



అంబేద్కర్ విగ్రహ అవమానంపై న్యాయవాది మారపాక రమేష్ కుమార్, దళిత ప్రజా సంఘాల నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు . అంబేద్కర్ విగ్రహం చుట్టూ కట్టిన ఫ్లెక్సీలు, బ్యానర్లు, తోరణాలను వెంటనే తొలగించాలని భవిష్యత్తులో విగ్రహ పరిసరాల్లో రాజకీయ ప్రచారాలకు అనుమతి ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే చట్టపరమైన చర్యలకు దిగుతామని, లీగల్ ఫైట్ కు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. దళితుల ఆత్మగౌరవాన్ని అవమానించే చర్యలపై కఠిన నిబంధనలు అమలు చేయాల్సిన అవసరం కొత్తగూడెం అధికారులకు ఉందని పేర్కొన్నారు. సామాజిక సామరస్యాన్ని భంగం కలిగించే చర్యలపై బాధ్యులపై తక్షణమే కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇకపై కూడా ఇలాంటి ఘటనలు పునరావృతమైతే బాధ్యులపై కఠిన చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవడమే కాకుండా కోర్టును ఆశ్రయించడానికి వెనుకాడబోమని స్పష్టం చేశారు. సమాజంలో మహనీయుల గౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని న్యాయవాది మారపాక రమేష్ కుమార్ , దళిత సంఘాల నేతలు పేర్కొన్నారు.

## భారతదేశ జనాభా గణన–2027 శిక్షణ కార్యక్రమం నిర్వహణ





**పాల్వంచ, ఏప్రిల్ 20, ప్రజాజ్యోతి:** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ డివిజన్‌లో భారతదేశ జనాభా గణన–2027 నేపథ్యంలో పాల్వంచ పట్టణంలో నిర్వహించనున్న జనాభా గణనపై సూపర్వైజర్లు మరియు ఎనుమరేటర్లకు శిక్షణ కార్యక్రమం సోమవారం నిర్వహించబడింది. ఈ శిక్షణ కార్యక్రమంలో జనాభా గణన ప్రక్రియ, గణన సమయంలో అనుసరించాల్సిన విధానాలు, డేటా సేకరణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. కార్యక్రమానికి మాస్టర్ ట్రైనీలు సాయి కృష్ణ, కిరణ్ కుమార్ గారు పాల్గొని శిక్షణ అందించారు. అలాగే మున్సిపల్ మేనేజర్ ఎల్.వి. సత్యనారాయణ, టౌన్ ప్లానింగ్ విభాగానికి చెందిన టీపిబీఓలు మరియు ఇతర అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ శిక్షణ ద్వారా జనాభా గణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు సిబ్బందికి అవసరమైన మార్గదర్శకాలు అందించబడ్డాయి.

## రైతు రిజిస్ట్రేషన్ తప్పనిసరి – మండల వ్యవసాయ అధికారి విజ్ఞప్తి



**దమ్మపేట, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందరికీ చేరేలా దమ్మపేట మండలంలో రైతు రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతున్నట్లు మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని రైతు సోదరులకు ముఖ్య సమాచారాన్ని వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ, దమ్మపేట మండలంలో మొత్తం 11,200 మంది రైతులు ఉండగా, ఇప్పటివరకు 8,200 మంది రైతులు మాత్రమే రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు. ఇంకా సుమారు 3,100 మంది రైతులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయలేదన్నారు.రైతు రిజిస్ట్రేషన్ అనేది పీఎం కిసాన్, ఎరువుల విక్రయాలు,ఇతర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేందుకు తప్పనిసరి అని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా రిజిస్ట్రేషన్ చేయించుకోని రైతులకు భవిష్యత్తులో ప్రభుత్వ పథకాల వర్తింపు నిలిపివేయబడే అవకాశం ఉందని హెచ్చరించారు.రిజిస్ట్రేషన్ చేయించుకోని రైతులలో చాలా మంది ఇతర ప్రాంతాల్లో ఉన్నవారని గమనించామని, వారు తమకు సమీపంలోని మీ సేవా కేంద్రం, సిఎస్సీ సెంటర్ లేదా సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారిని సంప్రదించి వెంటనే రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. రైతు సోదరులందరూ ఈ విషయాన్ని గమనించి, తప్పనిసరిగా రైతు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని దమ్మపేట మండల మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## మణుగూరుకు అంతర్జాతీయ గౌరవం

- - లక్ష్మి స్టీల్స్ వందనపు వాసుకు గౌరవ డాక్టరేట్ ప్రధానం



**మణుగూరు, ఏప్రిల్ 20, (ప్రజాజ్యోతి) :** మణుగూరు ఖ్యాతి దేశ రాజధాని ఢిల్లీలో మారుమోగింది. మణుగూరు పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, సామాజికవేత్త లక్ష్మి స్టిల్స్ అధినేత మరియు రోటరీ క్లబ్ మాజీ అసిస్టెంట్ గవర్నర్ వందనపు శ్రీనివాసరావు (లక్ష్మి స్టిల్స్ వాసు)కు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. అమెరికాకు చెందిన ప్రతిష్టాత్మక మేరీల్యాండ్ స్టేట్ యూనివర్సిటీ వారు ఆయనకు గౌరవ డాక్టరేట్ హానరీస్ కాసా పి.హెచ్.డి ప్రధానం చేశారు. ఆదివారం ఏప్రిల్ 19న న్యూఢిల్లీలోని ఇందిరాపురం హాబిటేట్ సెంటర్‌లో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి స్నాతకోత్సవంలో వందనపు వాసుకు ఈ గౌరవ డాక్టరేట్‌తో పాటు గోల్డ్ మెడల్ ను కూడా అందజేశారు. వ్యాపార నిర్వహణ మరియు సామాజిక సేవా రంగాల్లో ఆయన చేసిన విశిష్ట కృషిని గుర్తించి మేరీల్యాండ్ స్టేట్ యూనివర్సిటీ డాక్టరల్ మానిటరింగ్ బోర్డు ఈ పురస్కారాన్ని ప్రకటించింది. దీంతో మణుగూరుకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన వందనపు వాసుని పలువురు పట్టణ ప్రజలు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## లిటిల్ స్టార్స్ ఛాంపియన్స్ ట్రోఫీకి ఘన శ్రీకారం

- పాల్వంచ 38వ డివిజన్ కార్పొరేటర్ బత్తుల మధుచంద్ చేతుల మీదుగా ప్రారంభం

**పాల్వంచ, ఏప్రిల్ 20, ప్రజాజ్యోతి:** పాల్వంచ గట్టాయిగూడెంలో నిర్వహించిన లిటిల్ స్టార్స్ ఛాంపియన్స్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్‌ను 38వ డివిజన్ కార్పొరేటర్ బత్తుల మధుచంద్ రిబ్బన్ కట్ చేసి, టాస్ వేసి, బ్యాటింగ్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, చిన్న పిల్లల కోసం ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. క్రీడలు శారీరకంగా, మానసికంగా పిల్లల అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని చెప్పారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని విద్యార్థులకు సూచించారు. టోర్నమెంట్ నిర్వహకులు ప్రసాద్, మహేష్‌లను ప్రత్యేకంగా అభినందిస్తూ, వారి కృషిని ప్రశంసించారు. స్థానికంగా ఈ టోర్నమెంట్‌కు మంచి స్పందన లభించగా, పిల్లల్లో ఉత్సాహం ఉప్పొంగింది.



